

# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER

## ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం



శనివారం, జులై 20, 2024 పేజీలు : 4 వెల : 3




- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

4






# పెదవాగు ప్రాజెక్టుకు గండి

- నీట మునిగిన 15 గ్రామాలు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న ప్రజలు
- కొట్టుకుపోయిన వేల ఎకరాల పంట, పశువులు
- పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ

–వివరాలు 2లో..

# సాగర్ జలాలు విడుదల చేయాలి

**ఖమ్మం జిల్లా బ్యూరో, జులై19 (తెలంగాణ కెరటం):** తాగునీటి ఇబ్బందులు దృష్ట్యా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎన్.ఎస్. పి సీఈ తో మాట్లాడారు. సత్వరమే నాగార్జున సాగర్ జలాలు విడుదల చేయాలని కోరగా శుక్రవారం ఎడమ కాలు వకు నీళ్ళు విడుదల చేశారు. పాలేరు రిజర్వాయర్ కు శనివారం సాగర్ జలాలు చేరనున్నాయి. పాలేరు పరిధిలోని ఇరిగేషన్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు తగిన పర్యవేక్షణ చేస్తూ తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.



భారీ వర్షాల నేపథ్యంలో..

# అధికారుల అప్రమత్తం

- వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి..
- పిల్లలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి
- పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

3 లో





# 'రుణం' తీర్చుకున్నారు..

- ఖమ్మం మార్కెట్ లో సంబరాలు జరుపుకున్న రైతులు, రైతు సంఘాల నాయకులు
- సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

–వివరాలు 3లో..

ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల

# నిర్మాణానికి శ్రీకారం

- మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి
- కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు
- త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు

2



తెలంగాణ కెరటం TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER
శనివారం, జూలై 20, 2024

# పెద్దవాగు ప్రాజెక్టుకు గండి

**జలదిగ్బంధనంలో 15 గ్రామాలు**
**ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న ప్రజలు**
**నీట మునిగిన వేల ఎకరాల పంట, పశువులు**
**పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, జూలై19 (తెలంగాణ కెరటం):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రాజెక్టు పెద్దవాగు కట్ట తెగిపోయింది. దాదాపు 250 మీటర్ల మేర కట్టకు గండిపడింది. మూడు గేట్లలో ఒక గేటు తెరుచుకోకపోవడంతో వరద కట్టలు తెంచుకుని గ్రామాలపై పడింది. 15 గ్రామాల ప్రజలు వరద ముంపులో ప్రాణాలు అరచేతపట్టుకుని సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని ఒంటిబండ, వేలేరుపాడు, కమ్మరిగూడెం, కొత్తపూచిరాల, అల్లూరినగర్, పాతపూచిరాల, గుల్లవాయి, వసంతవాడ, సొందిగొల్లగూడెం గ్రామాలు వరదలో మునిగాయి. దాదాపు 10 వేల మంది నిరాశ్రయులయ్యారు. వరద బాధితులను రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, ఓ హెలికాప్టర్‌ను రంగంలోకి దింపారు.పెద్దవాగు ప్రాజెక్టు కట్ట తెగడంతో తెలంగాణలోని అశ్వారావుపేట మండలంలో కోయరంగాపురం, రమణక్కపేట, కొత్తూరు, గుమ్మడవల్లి గ్రామాలకు పాక్షికంగా నష్టం వాటిల్లింది. తెలంగాణలో 3 వేల ఇళ్లు పాక్షికంగా వరద భారిన పడ్డాయి. పంట పొలాలు నీట మునిగాయి. నష్టం అంచనా అందాల్సి ఉంది.వ్యవసాయ పనుల కోసం వెళ్లిన 40 మంది కూలీలు వరద నీటిలో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. హెలికాప్టర్ ద్వారా 26 మందిని, జిల్లా పోలీస్ శాఖ తరఫున ఏర్పాటు చేసిన డిడిఆర్ఎఫ్ బృందం చేత 14 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. పెద్దవాగు ప్రాజెక్టు వరద ఉధృతి కారణంగా ముంపునకు గురైన గుమ్మడివల్లి, కొత్తూరు గ్రామాలను సందర్శించి అక్కడి పరిస్థితిని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, పీఓ అశ్వారావుపేట ఎమ్మెల్యే ఇతర అధికారులతో కలిసికలిసి పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలించారు.



## వ్యకాస శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఖమ్మంరూరల్, జూలై19 (తెలంగాణకెరటం) :** ఖమ్మం రూరల్ మండలంలోని కాచిరాజుగూడెం గ్రామంలో ఈనెల 24వ తేదీన నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండల రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నెకంటి సంగయ్య అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో వ్యకాస ముఖ్య కార్యకర్తల సమావేశం కత్రం ఉపేందర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంగయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను వివరించారు. శిక్షణ తరగతుల్లో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం, నూతన డిమాండ్లు,కేంద్ర,రాష్ట్ర రాజకీయ విధానాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ శిక్షణ తరగతులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలోని వ్యకాస నాయకులు,వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, వ్యకాస నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,నందిగామ కృష్ణ, కర్లపూడి వెంకటేశ్వర్లు, దుండిగల రాంబాబు,గుంటి వెంకన్న,పగిడిపల్లి వెంకట్రావు,గోగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం

**మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు**
**మంత్రి పొంగులేటి కృషి**
**కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు**
**త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు**



**ఖమ్మం రూరల్, జూలై19 (తెలంగాణకెరటం) :** మంత్రి పొంగులేటి చొరవతో పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ పరిధిలో కళాశాలకు కేటాయించిన ముప్పై ఎకరాల్లో శాశ్వత భవనం నిర్మాణం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎన్నికల స్టంట్ లో భాగంగా జెఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికీ దాని నిర్మాణంపై శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కళాశాలను అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలకు శాశ్వత భవనం ఉండేలా కృషి చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం జెఎన్టీయూ అధికారులు కాంటూర్ సర్వేను పూర్తి చేశారు. భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ప్రణాళికలను రూపొందించారు. జెఎన్టీయూహెచ్ డైరెక్టర్లు, ప్రొఫెసర్లు డాక్టర్ వి.వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి, డాక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సర్వేయర్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించారు. త్వరలోనే శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లను చేస్తున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER



# పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



**వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి**

**అత్యవసర సమయాల్లో అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111..**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మంబ్యూరో, జులై19 (తెలంగాణ కెరటం) :** ఖమ్మం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జలాశయాలు, చెరువులు,వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.అత్యవసర సమయాల్లో సహకారం అందించేందుకు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111 అందుబాటులో వుంటుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక పోలీసులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు,సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉండటంతో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఖమ్మం మార్కెట్ లో రైతుల సంబరాలు




**ఖమ్మంబ్యూరో, జులై19 (తెలంగాణ కెరటం) :** రైతులు, రైతు సంఘాల నాయకులు శుక్రవారం ఉదయం ఖమ్మం గ్రేన్ మార్కెట్లో రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తాం అని చెప్పడం జరిగింది..ఈ హామీలో భాగంగా మన ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా రెండు విడుదలగా ఈ రుణమాఫీని చేయడం జరుగుతుంది అందులో భాగంగా మొదటి లక్ష రూపాయల రుణమాఫీ లో భాగంగా నిన్న ప్రభుత్వం లక్షల మంది రైతులకు లక్ష లోపల మంజూరు చేసింది కావున ఈ సందర్భంగా రైతులు ఆనంద ఉత్సవాల్లో మునిగి తేలేరు. ఈ సందర్భంగా మన గ్రేయిన్ మార్కెట్లో ఈరోజు మన ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు మన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు మిఠాయి పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.వ్యవసాయ మార్కెట్ లో రైతులు కమిషన్ దారులు దడవాయులు కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున బాణాసంచా టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరావు గారు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జవిద్,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధా కిషోర్, గుత్తా వెంకటేశ్వర్ రావు, నగర కార్పొరేటర్లు కమర్తపు మురళీ,మలిదు జగన్,కొప్పెర ఉపేందర్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి తల్లాడ రమేష్ దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల వెంకటేశ్వర్లు, ఎగుమతి శాఖ అధ్యక్షుడు నల్లమల ఆనంద్, నగర ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్. తాతా రఘురాం. ఎర్రగడ్డ హనుమంతరావు. మెల్లచెర్వు వెంకటేశ్వర రావు, ట్రాలి సంఘం సున్నా మాధవ రావు బొమ్మా ఉదయ్, వెన్నా శ్రీధర్ బాబు,భాదే రవి, బుర్లె లక్ష్మి నారాయణ,కైలాసపు వేణు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,జహీర్, సాదే శంకర్ బోజెడ్ల సత్య నారాయణ, తుపాకుల మధు మేకల అశోక్ దడవాయ సంఘ నాయకులు ర్యాలీ సంఘ నాయకులు కార్మికులు రైతులు రైతు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎరువుల దుకాణదారుల సంఘం మండల కమిటీ ఎన్నిక



**కూసుమంచి, జులై19 (తెలంగాణ కెరటం) :** కూసుమంచి మండలం ఎరు వులు విత్తనాలు పురుగు మందుల దుకాణదారులు, డీలర్ల కమిటీ సమావేశం శుక్రవారం మండలంలోని పాలేరు లో జరిగింది ఈ కమిటీ సమావేశంలో మండలంలోని సుమారు 50 మంది ఫెర్టిలైజర్స్ డీలర్లు పాల్గొని నూతన మండ ల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులను జిల్లా కమిటీ ఈసీ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం మండల కమిటీ అధ్యక్షుడుగా ఇంటూరి నారాయణ, కార్యదర్శిగా ఎం. శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఈసీ కమిటీ సభ్యులుగా మహమ్మద్ రంజాన్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశం లో డీలర్లు తిరుపతిరావు ఇందుర్తి వెంకటరెడ్డి, బండ్ల సోమిరెడ్డి, ఎస్ . శ్రీనివాస్ రెడ్డి హరీష్ రావు, కన్నయ్య తాళ్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి

**కూసుమంచి ఎంఈవో బీవీ రామాచారి**

**కూసుమంచి, జులై19 (తెలంగాణ కెరటం) :** విద్యార్థులను ఉన్న తులుగా తీర్చిదిద్దాలని కూసుమంచి ఎంఈవో బీవీ రామా చారి అన్నారు. శుక్రవారం కూసుమంచి ఎస్సీ కాలనీ నుంచి బదిలీ అయిన ఉపా ధ్యాయుల సన్మాన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని.. ఎక్కడ పనిచేసిన అంకితభావంతో పని చేయాల ని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపం చంలో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన చేపట్టి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది న కోటేశ్వరరావు, బదిలీపై వెళ్లిన శ్రీనివాసా చారి, విజయ లక్ష్మిని సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యా ర్థులు పరీక్ష ప్యాడ్లు, తదితర సామగ్రి అందించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల హెచ్ఎం భాస్కర్, కూసుమంచి ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, విజయకుమారి, స్వరూప, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, జాఫర్ పాల్గొన్నారు.



తెలంగాణ కెరటం TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER
శనివారం, జులై 20, 2024

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ : భూక్యా సురేష్



**ఖమ్మంరూరల్, జులై19 (తెలంగాణకెరటం) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ అన్నారు. రైతు ఋణమాఫీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో భాగంగా రెండు లక్షల రుణమాఫీని చేయబోతున్నామని తెలిపారు, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేదీ లోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభు త్వం లక్ష్యమని అన్నారు గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వడ్డీలకుకూడా సరిపోలేదని విమర్శించారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేడు లక్షలోపు ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరుగిందని, లక్ష యాభై వేల రూపాయల వరకు ఈ నెల చివరి వరకు చేసి వచ్చే నెల మొదటి వారానికి రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారని తెలిపారు. ఈ ఋణమాఫీ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లకు రైతులు ఋణపడి ఉంటారన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : వైరా ఏసీపీ

**ఖమ్మంబ్యూరో, జులై19 (తెలంగాణకెరటం) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వరదల పట్ల అప్రమతంగా ఉండాలి : కలెక్టర్




**భద్రాద్రికొత్తగూడెంజిల్లాబ్యూరో, జులై19 (తెలంగాణకెరటం) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా జితేష్ వి. పాటిల్ కలెక్టర్ అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ లు ,ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు మరియు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మరియు వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులు అన్ని ప్రాజెక్టుల వద్ద ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రాజెక్టుల వద్ద గేట్లు తెరుచు సమయం ముందుగా క్రింద ఉన్న గ్రామాలకు తెలియజేయాలని ఆదేశించారు. నీరు క్రిందకి వదిలిన వెంటనే తాసిల్దారులు, ఎంపీడీవోలు అన్ని గ్రామాలకు చాటింపు ద్వారా తెలియజేయాలని, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రతి గ్రామాలలో పునరావాస కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో మరమ్మతులకు గురైన బ్రిడ్జిలు గుర్తించి వాటికి తగిన మరమ్మత్తులను సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. వరద సాయం కు కావలసిన పనిముట్లు లైట్లు, మైకులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ సెక్రెటరీ కి మైకు మరియు టార్చ్ లైట్ అందజేస్తామని తెలిపారు. తాసిల్దారులు అందరికీ వరద నష్టం పై ఇచ్చే పరిహారంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు అప్రమత్తంగా ఉంటూ వరద అనంతరం గ్రామాల్లో కరెంటు మరియు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో తక్షణమే పారిశుద్ధ్యం చేపట్టి బ్లీచింగ్ చెయ్యాలని తెలిపారు. వరద బాధితులకు కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వరద బాధితులకు పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు కల్పించాలని తాసిల్దారులను ఆదేశించారు.వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్ మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. దీనికిగాను సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మణుగూరు, భద్రాచలం, అశ్వరావుపేట,మరియు చర్ల లో బోట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఇద్దరికీ లొకేషన్ మరియు వరద సంబంధించిన సమాచారం పంపే విధంగా తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా తెలిపారు. అధికారులందరూ శ్రద్ధతో తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వరద సహాయానికి కావలసిన పరికరాలు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు నివేదిక సమర్పించాలని తెలిపారు.

# బాబాకు ఘనంగా కనకాభిషేకం..

**బాబా వారికి నోట్లతో అలంకరణ**
**కనకాభిషేకం విద్యుత్ కాంతులతో నగర సంకీర్తన**

**ఖమ్మంబ్యూరో, జులై19 (తెలంగాణకెరటం) :** ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వరప్రదాత షిర్డీసాయి మందిరంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీ సాయినాధునికి కనకాభిషేకం, బాబా వారికి మూడున్నర లక్షలు రూపాయలు అలంకరణ, సాయంకాలం వరప్రదాత షిర్డీ సాయిమందిర్ కోలాట బృందం వారి కోలాటము తో మేళతాళములతో, విద్యుత్కాంతి దీపాలతో, అశేష భక్తజన సందోహంతో, దీక్షా స్వాముల నగర సంకీర్తనలతో, నృత్యములతో వైభవోపేతంగా బాబా వారి మందిరం నుండి గాంధీ చౌక్, రైల్వే గేట్, కమాన్ బజార్, కస్బా బజార్, పాత మున్సిపాలిటీ, పి ఎస్ ఆర్ రోడ్ ప్రాంతాలలో స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేముల పల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు అనేకమంది సాయి నాధుని భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.



